# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 213 | మంగళవారం 23-12-2024 | పేజీలు : 8 | వెల-6








## టికెట్ రేట్లు తగ్గితేనే మంచిది

ధరలు ఎక్కువుంటే ఆడియెన్స్ థియేటర్లకు వస్తలేరు

సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నం

తెలంగాణ ఫిల్మ్ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

2లో

# టాలీవుడ్‌లో టెన్షన్



## బెన్ఫిట్ షోలు, టికెట్ రేట్లపై హైరానా!

## ఒక్కటవుతున్న నిర్మాతలు

### అల్లు అర్జున్ వ్యవహరించిన తీరుపై ఆందోళన

- సంక్రాంతి సినిమాలకు ఎఫెక్ట్ అని టెన్షన్
- సర్కారుతో చర్చలకు వెళ్లేందుకు సినీ పెద్దల ప్లాన్
- రంగంలోకి దిగిన నిర్మాత నాగ వంశీ

హైద్రాబాద్ పల్లె వెలుగు

పుష్ప వివాదం టాలీవుడ్ ను టెన్షన్ పెడుతోంది. బెన్ఫిట్ షోలను రద్దు చేస్తున్నట్టు, టికెట్ రేట్లను పెంచుకునేందుకు అనుమతి లేదంటూ సీఎం

### హైదరాబాద్ లోనే ఇండస్ట్రీ


సినీ పరిశ్రమ ఎక్కడికీ వెళ్లదని, హైదరాబాద్ లో ఉంటుందని నిర్మాత నాగ వంశీ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్నదంతా తప్పుడు ప్రచారమని కుండబద్దలు కొట్టారు. తాను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నాని అన్నారు. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. ఇండస్ట్రీకి ఏపీ ప్రభుత్వం

### అమరావతి నిర్మాణం...

## మరో రూ. 2,723 కోట్ల పనులకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

- అమరావతి పనులను పరుగులు పెట్టించే పనిలో చంద్రబాబు
- 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశం
- రాజధాని రింగ్ రోడ్డుపై అధికారులతో చర్చ

2లో





## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

- నేడు కృషా? జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన
- గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన





ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ ఆయన క ృషా? జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ చేపట్టిన అభివ ృద్ధి పనులను పరిశీలించారు.

పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు,

పల్లె వెలుగు

మంగళవారం 24-12-2024

## స్మగ్లింగ్ చేసే హీరోకు జాతీయ అవార్డులా?:

- పుష్ప సినిమాపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం
- జై భీమ్ లాంటి సినిమాకు అవార్డులు రాలేదని ఆవేదన
- పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులివ్వడమేమిటని ప్రశ్న
- పుష్ప సినిమా చూసి రెండు మర్డర్లు చేసిన నేరస్థులు దొరికారన్న మంత్రి




# టాలీవుడ్‌లో టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ వేదికగా చేసిన ప్రకటనతో ఆందోళన మొదలైంది. సంక్రాంతికి మూడు పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపునకు అనుమతి లేకుండా నిండా నష్టపోతామని నిర్మాతలు, దర్శకులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంక్రాంతికి రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్, బాలకృష్ణ సినిమా డాకుమహరాజ్, విక్టరీ వెంకటేశ్ సినిమా సంక్రాంతికి వస్తున్నాం.. రిలీజ్ కానున్నాయి. ఈ సినిమాల్లో గేమ్ చేంజర్ భారీ బడ్జెట్ మూవీ.. అదే విధంగా గేమ్ చేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాలకు దిల్ రాజు నిర్మాతగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటన ప్రకారం బెన్ఫిట్ షోలు, టికెట్ల ధర పెంపు ఉండదు.. అదే జరిగితే ఇబ్బందులు తప్పవనే భావన సినీ



నిర్మాతల్లో నెలకొంది.

**సర్కారుపైనే ప్రెస్ మీటా?**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీలో ప్రకటన చేసిన తర్వాత గంటల వ్యవధిలో అల్లు అర్జున్ తన నివాసంలో ప్రెస్ మీట్ పెట్టి.. తన వ్యక్తిత్వ హననం చేశారంటూ సీఎంను ఉద్దేశించి మాట్లాడటాన్ని సినీ నిర్మాతలు తప్పుపడుతున్నారు. అలా మాట్లాడకుండా ఉండాల్సిందంటున్నారు. ప్రభుత్వం సహకరిస్తేనే ఇండస్ట్రీ మనగలుగుతుందనే భావనను వ్యక్తం చేస్తున్నారు.

**సీఎంను కలిసే యోచనలో ఇండస్ట్రీ**

తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ చైర్మన్, నిర్మాత దిల్ రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన వచ్చాక నిర్మాతలు సంప్రదింపులు జరిపే అవకాశం ఉంది. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ ఇవాళ మీడియాకు వెల్లడించారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్'మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు.

బన్నీ ప్రెస్ మీట్ పెట్టడం ద్వారా గ్యాప్ పెరిగిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత ఓయూ జేఏసీ విద్యార్థులు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడాన్ని ప్రస్తావిస్తున్నారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి ఉండకపోతేజనాల్లో వ్యతిరేకత వచ్చేది కాదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీలపై సీఎం చంద్రబాబు వరాల జల్లు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 కోట్లు**

**బీసీ హాస్టల్ విద్యార్థులకు రూ.155.32 కోట్ల అదనపు చెల్లింపు**

**డైట్ బిల్లులకు రూ.45.52 కోట్లు**

**కాస్మోటిక్ ఛార్జీల కింద రూ.21.60 కోట్లు**

**అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు**

**104 హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు**

**అసంపూర్తిగా నిలిచిన 5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు : మంత్రి సవిత**



**అమరావతి : చీఫ్ బ్యూరో డిసెంబర్ 23 నంది పత్రిక** రాష్ట్రంలో వెనుకబడిన తరగతులపై సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఆ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గత నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన నిధులు, ఈ 6 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు అంశాల వారీగా సమీక్షించారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థుల డైట్ బిల్లుల కోసం బడ్జెట్ లో కంటే అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు అంగీకరించారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో డైట్ ఛార్జీలకు రూ.135 కోట్లు చెల్లించారని, ఇప్పుడు అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాస్మోటిక్ ఛార్జీలకు బడ్జెట్ లో రూ.11 కోట్లు కేటాయించగా, అదనంగా రూ.21.60 కోట్లు మంజూరుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని మంత్రి సవిత తెలిపారు. ట్యూటర్ల పారితోషకానికి బడ్జెట్ లో కోటి రూపాయలు కేటాయించగా, ఇప్పుడు రూ.3.20 కోట్లు అదనంగా చెల్లించడానికి ఆదేశించారన్నారు. గతంలో నిర్మాణం ప్రారంభించి 80 శాతం పనులతో అసంపూర్తిగా నిలిచిపోయిన 5 బీసీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. ఇలా గత బడ్జెట్ కంటే అదనంగా 155.32 కోట్లు చెల్లిస్తూ సీఎం చంద్రబాబు నిర?యం తీసుకున్నారని మంత్రితెలిపారు.

బీసీ స్టడీ సర్కిల్ కు అమరావతిలో 5 ఎకరాలు

బీసీ అభ్యర్థుల కోసం ఇటీవల విజయవాడలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ప్రారంభమైన నేపథ్యంలో...రాజధాని ప్రాంతం అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్ కు శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర?యించిందని మంత్రి తెలిపారు. ఈ భవనం కోసం అమరావతిలో 5 ఎకరాలు కేటాయింపునకు ప్రతిపాదనలు పరిశీలిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. విజయవాడలో ప్రారంభించిన సివిల్స్ కోచింగ్ సెంటర్ ను పకడ్బందీగా నడపాలని, ఉత్తమ ఫలితాలు రాబట్టాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు.

**ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 చెల్లింపు**

కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కోసం రూ.254.48 కోట్లు చెల్లించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.31.51 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.222.97 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాలుగా సింగిల్ నోడల్ అకౌంట్ కు బదిలీ చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

**ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు**

రాష్ట్రంలో తొలి విడతగా 104 బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారని మంత్రి తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యం పెంచడంతో పాటు విషయ పరిజ్ఞానం పెంపుదలకు ఈ రిసోర్సు సెంటర్లు ఎంతో ఉపయోగపడనున్నాయన్నారు. ఈ నెలాఖరులోగా ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

**5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు**

రాష్ట్రంలో అసంపూర్తిగా 80 శాతం పనులతో నిలిచిపోయిన అయిదు బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారనిమంత్రితెలిపారు.. తక్షణమే నిర్మాణాలు పూర్తి చేసి, వాటిని వినియోగంలోకి తీసుకోవాలని స్పష్టంచేశారన్నారు.

మరిన్ని అంశాలు :

- 2014-19 మధ్య ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ.45.54 కోట్ల బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- నిర్మాణంలో ఉన్న మూడు బీసీ భవనాలను పూర్తిచేయడానికి రూ.10.12 కోట్లు విడుదల చేశామని, తక్షణమే ఆ భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకోవాని ఇప్పటికే రూ.18 కోట్లు కేటాయించిన వసతి గృహాల్లో వంట సామాగ్రి, ఇతర వస్తువుల కొనుగోలు చేయాలన్నారు
- జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ కులాల కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి గల అవకాశాలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు
- విడుదల చేసిన రూ.13.10 కోట్లతో వెంటనే వసతి గృహాల మరమ్మతులు చేపట్టాలి.
- బీసీ రక్షణ చట్టం, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యసాధ్యాల కోసం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటుకు ఆదేశించారు
- బీసీ యువతను, మహిళలను ఎంఎస్ఎంఈ ద్వారా పారిశ్రామిక వేత్తలుగా రూపొదించడానికి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఆర్థిక చేయూత ఇవ్వాలని ఆదేశించారు. కాపు భవనాలను పూర్తి చేయడానికి రూ.5.41 కోట్లు విడుదలకు అంగీకరించిన సీఎం చంద్రబాబుఈడబ్ల్యూఎస్ లో ఉన్న బీపీఎల్ కుటుంబాలను అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్న సీఎం ఏపీ బ్రాహ్మణ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ మాదిరిగా ఇతర ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేసి వ్యక్తిగత, గ్రూపు రుణాలు అందించాలని

గుంటూరులోని బ్రాహ్మణ కార్పొరేషన్ కు చెందిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమానికి వినియోగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రిసవిత తెలిపారు.




# టికెట్ రేట్లు తగ్గితేనే మంచిది

- తెలంగాణ ఫిల్మ్ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

**హైదరాబాద్:** సినిమా టికెట్ రేట్లు తగ్గితేనే మంచిదని, ధరలు ఎక్కువుంటే ఆడియెన్స్ థియేటర్లకు రావట్లేదని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్తెలిపింది. టికెట్ ధరల, బెనిఫిట్ షోల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొంది. జూబ్లీహిల్స్‌లోని తెలుగు ఫిలిం చాంబర్‌లో ఎగ్జిబిటర్లు ఇవాళ మీడియాతో మాట్లాడుతూ 'టికెట్ ధరలు పెంచడం వల్ల ప్రేక్షకులు ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మా కృతజ్ఞతలు. పెద్ద సినిమాలకు టాకీసుల సంఖ్య పెంచుకోవాలి . అంతేగానీ ప్రజల నుంచి డబ్బులను పిండుకోకూడదు. థియేటర్లలో ఏ సినిమా అయినా నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండాలి. రేట్లు ఎక్కువ ఉంటే ఒక వారానికే సిన్మా పరిమితం కావాలి. ఏపీలోనూ ఇదే నిర్ణయాన్ని తీసుకోవాలి' అని సూచించారు.

## అమరావతి నిర్మాణం...

# మరో రూ. 2,723 కోట్ల పనులకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రపంచ బ్యాంకు అండతో అమరావతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పెట్టించే పనిలో ఉన్నారు. తాజాగా అమరావతిలో మరో రూ. 2,723 కోట్ల పనులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. సీఆర్డీయే 44వ సమావేశంలో ఆయన పలు నిర?యాలు తీసుకున్నారు.

జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర?యం తీసుకున్నారు. రాజధాని రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై కూడా అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. మరోవైపు, ఇప్పటి వరకు రూ. 47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీయే ఆమోదం తెలిపింది.

# రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.







# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 248 ఫిర్యాదులు**

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియాలి**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 .పల్లె వెలుగు** ):ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను క్షుణ?ంగా విని మానవతా ద ృక్పథంతో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు ప్రజలు సంత ృప్తి చెందేస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా కలెక్టర్ లాగిన్ లో రీ ఓపెన్ అవుతున్నాయని గడువులోగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన విశ్లేషణాత్మక నివేదికలను ప్రతి అధికారి క్షుణ?ంగా చదివి అందులోని లోపాలను సరి చేసుకొని ప్రజా సమస్యలను మరింత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు ఇచ్చిన అర్జీని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. ఇంగ్లీషులో కాకుండా తెలుగులో పూర్తిస్థాయి వివరణలను ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2673 ప్రజా సమస్యలను నిరీ?త కాల వ్యవధిలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకా 20 లక్షల పది దినాల లక్ష్యాన్ని అధిగమించాల్సి ఉందని ప్రతిరోజు 35 వేల పని దినాల లక్ష్యాన్ని కేటాయించుకొని ఆ మేరకు పనులు చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ పెరిగితే తప్ప సిసి రోడ్లు, పశువుల షెడ్లు మంజూరు కావని నిర్దేశించిన లక్ష్యం మేరకు లేబర్ బడ్జెట్ మొబలైజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.





# దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం





**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు** ):దీరకాలికంగా పెండింగ్లో ఉన్న నిషేధిత భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి రాజుకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీరకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, డి పట్టా భూములు గత 12 సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ?ంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి తాసిల్దారులు, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయామని బాధిత రైతులు విన్నవించడంతో ఇందుకు సంబంధించిన రికార్డులను క్షేత్రస్థాయి కార్యాలయాల నుండి తెప్పించుకొని భూ సమస్యలను పరిష్కరించామన్నారు. ఇందుకు సంబంధించి తాసిల్దార్లు, ఆర్డీవోలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి క ృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని రిజిస్ట్రార్ ను కలెక్టర్ ఆదేశించారు. దీరకాలిక భూ సమస్య బాధితులైన నంద్యాల మండలం మూల సాగరం గ్రామ నివాసి జనాపాల శాంతి సర్వే నెంబర్ 2391 లో 0. 93 ఎకరాలు, కోవెలకుంట్ల బడపూడి సురేంద్ర సర్వేనెంబర్ 390-1 లో 3.27, డోన్ మండలం ఉంగరాణిగుండ్ల గ్రామంలో జి. వెంకట శివ రెడ్డి సర్వే నంబర్ 248లో 8.32, డోన్ మండలం దేవరబండ గ్రామంలో కె.వెంకట కుమార్ సర్వే నంబర్ 127లో 2.73, బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లి గ్రామంలో గొర్లగుట్ట చిన్న మద్దయ్య సర్వేనెంబర్ 779/1లో 3.79 ఎకరాలు, బనగానపల్లి మండలం పాండ్లపు గ్రామంలో చాకలి బాలరాజు చాకలి నరసింహుడు సర్వే నెంబర్ 9-1 లో 3.75 ఎకరాలు, మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో మనిమల మురళీ %ం/శీ% రమణ రెడ్డి సర్వేనెంబర్ 161/1%బా% లో 4.86 ఎకరాలు, మిడుతూరు మండలం సుంకేసుల గ్రామంలో యు. ఏళ్ల సుబ్బయ్య సర్వేనెంబర్ 435 లో 3.61 ఎకరాల ఉత్తర్వుల డి నోటిఫై పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

# వారబందీ పద్ధతిన నీటి విడుదల

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు**

:వెలుగోడు జలాశయంలో 12.000 టి.యం.సి ల నీరు మాత్రమే నిల్వ వున్నందున రబీ పంటలకు సోమవారం నుండి వదిలే నీటిని పొదుపుగా వాడుకోవాలని జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ సుబ్బరాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు గంగ కాలువ పరిధిలో 1,24,459 ఎకరాల అయకట్టుకు గాను రబీలో 84,000 ఎకరాల ఆయకట్టు ఆరుతడి పంటలకు మాత్రమే 2025 మార్చి నెలాఖరు వరకు వారబంది పద్ధతిలో అనగా 12 రోజులు కాలువకు నీరు వదలి 8 రోజులు నీరు నిలుపుదలచేయు పద్ధతిన విడుదల చేసేందుకు నిర?యించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలకు నీటిని వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే సుపరిపాలన

**-రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం**




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . .పల్లె వెలుగు** :పేద ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సుపరిపాలన వారోత్సవాలపై వర్క్ షాప్ నిర్వహించారు. డిఆర్ఓ రామునాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 25న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సుపరిపాలన వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో సుపరిపాలన అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన వారోత్సవంగా పరిగణించారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అకుంఠిత దీక్ష, అవిరళం క ృషి, అవిశ్రాంత శ్రమ ఉండాలన్నారు. ప్రజల దుఃఖాలను, బాధలను అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించిన నాడే సుపరిపాలన అవుతుందన్నారు. మంచి ఉద్దేశంతో మంచి మంచి పనులను చేపడితే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు జవాబుదారీతనంతో, అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, ఉత్తర్వులు చిత్తశుద్ధితో అమలు చేయడంతో పాటు ప్రజల దగ్గరికి చేరే విధంగా అధికారులు క ృషి చేయాలన్నారు. ప్రాదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా ప్రజా సమస్యలను సంత ృప్తి స్థాయిలో పరిష్కరించిన నాడే సుపరిపాలన అవుతుందన్నారు. అర్థశాస్త్ర రచయిత కౌటిల్యుడు సంక్షేమ అభివ ృద్ధికి పాటుపడిన అంశాలను వివరించారు. సుస్థిర అభివ ృద్ధి సంబంధించిన 17 అంశాలను అధిగమించేందుకు క ృషి చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చున్నారు. భారతీయ నాగరికత సురక్ష సంహిత సంస్కారలకు నాంది పలికి సత్వరమే న్యాయం అందించడానికి వీలయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి పనిచేస్తేనే అభివ ృద్ధి పథంలో నడిపించగలమన్నారు. పేద ప్రజలకు ఎలాంటి సర్వీసులు అందిస్తే జీవన ప్రమాణాలు పెంపొందుతాయో సంబంధిత అంశంపై సుదీర ప్రణాళిక వేసుకోవాలన్నారు. అంతిమంగా ప్రతి వ్యక్తి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే సుపరిపాలన ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు.



# చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . . పల్లె వెలుగు** ):చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించి చేనేత కార్మికులకు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా బనగానపల్లె మండలం, నందివర్గ గ్రామ చేనేత స్టాల్ ను ప్రారంభించి అధికారులందరిచే చేనేత వస్త్రాలను కొనుగోలు చేయించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రతివారం ధరించాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని ఈ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల తాను నందివర్గం చేనేత సొసైటీని సందర్శించారని 100 కుటుంబాలు 13 మగ్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రెండు మగ్గాల్లో చీరలు, మిగిలిన మగ్గాల్లో లుంగీలు, టవల్స్ మాత్రమే నేస్తున్నారని రోజు ఒక్కొక్కరికి 180 నుండి 190 రూపాయలు మాత్రమే కూలి గిట్టుబాటు అవుతుందోన్నారు. పేద స్థితిలో ఉన్న చేనేత సొసైటీలను ఆదరించి చేనేత ఉత్పత్తిదారులకు చేయూతను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచిస్తూ అధికారులందరి చేత చేనేత వస్త్రాలను కొనుగోలు చేయించారు.



# జాతీయ విధానం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు :వ్యవసాయ రైతు నల్ల చట్టాల జీవో కాఫీలను సంజీవనగర్ సెంటర్లో దహనం చేయడం జరిగింది. అనంతరం జాతీయ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీమతి రాజకుమారి గనియా గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పై నాయకులు మాట్లాడుతూ ఎన్డిఎ 3 నేత్రములోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన సూత్రాలకు కట్టుబడి ఉండకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాం మరియు నిజమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు మరియు వేదికలలో చర్చలు. సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. 20 21 డిసెంబర్ 9నమోర్చుతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఎన్డిఎ - ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉల్లంఘించింది ఢిల్లీ సరిహద్దుల్లో చరిత్రత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసింది 18వ లోకసభ తర్వాత ఎన్డిఎ -3 ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 20 24 జూలై 16 17 18 తేదీలలోప్రధానమంత్రి కి పార్లమెంటు సభలోని ప్రతిపక్ష నాయకులు మరియు పార్లమెంటు సభ్యులందరికీ సమర్పించింది తొమ్మిది ఆగస్టు 20 24న దేశవ్యాప్తంగా వ్యవసాయంపై కార్పొరేట్ నియంత్రణకు వ్యతిరేకంగా రైతుల నిరసనను నిర్వహించారు. ఎస్కేయంతో పాటు సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు మరియు వ్యవసాయ కార్మిక సంఘాల వేదికలు 500 కంటే ఎక్కువ జిల్లాలలో భారీ కార్మిక-రైతు నిరసన ప్రదర్శనలు నిర్వహించే దాదాపు పది లక్షల మంది ప్రజలు పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. 20 24 నవంబర్ 26న జిల్లా కలెక్టర్ల ద్వారా వివరాలు అందించడం జరిగింది. ఇది అత్యంత దురద్రృష్టకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోరాటాలపై రైతు సంఘాలతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేరు. బదులుగా శాంతియుత ప్రదర్శనలు



నిర్వహించినందుకు టింగర్ గ్యాస్ సెల్లింగ్.

రబ్బర్ బుల్లెట్లు వాటర్ ఫిరంగులు మరియు వందలాది మంది రైతులను జైలులో పెట్టడం ద్వారా పంజాబ్ మరియు ఉత్తర ప్రదేశ్ లోని నోయిడా-గ్రేటర్ నోయిడా లోని శంభు మరియు కనూరి సరిహద్దుల్లో రైతుల పోరాటాలను క్రూరంగా అనసి వేసేందుకు సిద్ధమైన గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. జాతీయ విధానం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి

# రైతులకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


## -రైతు కార్మిక సంఘాల నిరసన

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు ):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలో రైతులు చేసిన పోరాటం ఫలితంగా వెనక్కి తగ్గి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందిస్తామని, విద్యుత్ డిస్కంల ప్రైవేటీకరణను ఆపేందుకు సిద్ధమని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చక పోవడం రైతులపై మోడీ ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధిని బయటపెడుతుందని రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్,ఏ రాజశేఖర్, రైతు సంఘము జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు డి లక్ష్మణ్, వెన్న బాల వెంకట్, రైతు సంఘం నాయకులు పుల్లా నరసింహులు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రంగనాయకులు, రాంబాబు, కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్క్, రైతులు శ్రీనివాసరెడ్డి వీరితో పాటు రైతు సంఘం,కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు వందమంది పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ డిస్కముల ప్రైవేటీకరణ ఆపాలని, ఢిల్లీలో గతంలో సంవత్సరం పాటు పోరాటం చేసిన రైతులకు మోడీ ప్రభుత్వం తలోగ్గి సమస్యలు పరిష్కారం చేస్తామని రాతపూర్వకంగా సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చి నేటి వరకు నెరవేర్చకపోవడం చాలా దుర్మార్గమని వాటిని నెరవేర్చాలని కోరుతూ దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు ఆందోళన తెలియజేస్తు ఉంటే నిరంకుశంగా వ్యవహరించి ఎక్కడికక్కడ రైతుల ను అణచివేయడం చాలా దుర్మార్గమని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని దొడ్డి దారిలో అమలు చేయడం సరైనది కాదని,నోయిడా -గ్రేటర్ నోయిడా లో రైతులందరినీ జైల్లో వేయడం నిరంకుశ ప్రభుత్వానికి నిదర్శనమని వెంటనే జైలు నుంచి రైతులను విడుదల చేయాలని,ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై కర్కషంగా వ్యవహరిస్తూ చేస్తున్న అణచివేతను ఆపాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ప్రాణాలను కాపాడాలని సుప్రీంకోర్టు చెప్పిన స్పందించకుండా నిర్లక్ష్యంగా ఉండడం రైతుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైనది కాదని ఈ విధానం మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని ఇప్పటికైనా రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి క ృషి చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రతినెలా పింఛన్ అమలు చేయాలని, ప్రక ృతి వలన ఇప్పటికే నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ క్రింది ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ప్రధానమంత్రి రైతులకు ఇచ్చిన హామీలనుబి అమలు చేయాలి. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించాలి. నోయిడాబి గ్రేటర్ నోయిడా రైతులందరినీ జైలు నుంచి విడుదల చేయాలి. ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలి అని డిమాండ్ చేశారు.



# సంక్షేమ గృహాలు మరమ్మతులు పూర్తిచేయండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 23 పల్లె వెలుగు

సంక్షేమ వసతి గ ృహాల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతిని కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హౌసింగ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై వసతి గ ృహాల మరమ్మత్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గ ృహాలకు రూ. 1.29 కోట్లు, బీసీ సంక్షేమ వసతి గ ృహాలకు రూ. 15 లక్షల చొప్పున తొలి విడత పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. వసతి గ ృహాల విద్యార్థుల ఇబ్బందులను తొలగించే దిశగా ముందుగానే గ ృహ నిర్మాణ శాఖకు ఆదేశాలు ఇచ్చి సంక్షేమ వసతి గ ృహాల మరమ్మత్తులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 51 వసతి గ ృహాలు ఉన్నాయని, వాటిలో ఎస్.సి - 35, బి.సి - 29, ఎస్టి - 2 ఉన్నట్లు తెలిపారు. ఎస్సీ -29, బిసి -10, ఎస్టి -1 మొత్తం 40 సంక్షేమ వసతి గ ృహాలు సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. వసతి గ ృహాలలో స్లాబ్ మరమ్మత్తులు, టాయిలెట్లు మరమ్మత్తులు, నూతన టాయిలెట్లు ఏర్పాటు, డోర్లు, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ వర్క్, ఆర్వో ప్లాంట్స్, తదితర పనులను చేపట్టి పూర్తి చేయవలసి ఉండగా, ఇప్పటికే పనులను ప్రారంభించి చేయడం జరుగుచున్నదని తెలిపారు. అలాగే సీసీ కెమెరాలు, పరుపులు, ఇన్వర్టర్లు తదితర మౌలిక వసతుల అభివ ృద్ధికి దాతల సహకారాన్ని కోరడం జరిగిందని, ఏ ఏ వసతి గ ృహాలకు ఏర్పాటు చేయాల్సి ఉందో నివేదికను అందజేయాలని సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. నిధులకు ఇబ్బంది లేదని చేపట్టిన పనులను త్వరితను పూర్తిచేసే అందజేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వసతి గ ృహాల్లో మెరుగైన ఏర్పాట్ల కారణంగా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థితిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ హరిహరనాథ్, ఈఈ బి.పిచ్చయ్య, బి.సి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, ఎస్టి వెలేఠ్ అధికారి డి.పుష్ప రాణి, ఇన్చార్జి ఎస్సీ వెలేఠ్ అధికారి బి వి ఎస్ బి రామాంజనేయ రాజు పాల్గొన్నారు

## దేవులపల్లి రమేశ్ కు విమల సాహితీ సన్మానం

సిద్దిపేట, నంగునూర్,డిసెంబర్ 23 పల్లె వెలుగు హైదరాబాదులో సిటీ కల్చరల్ చిక్కడపల్లి లో విమల సాహితీ సమితి, అధ్యక్షులు ప్రముఖ కవి డా. జెల్ది విద్యాధర్ రచించిన "కోహినూర్"పుస్తక ఆవిష్కరణలో నంగునూర్ మండలనికి చెందిన కవి దేవులపల్లి రమేశ్,కవి సమ్మేళనం లో "గ్రంథాలయం"అనే కవిత గానం చేసినందుకు సాహిత్య రంగంలో సేవలు అందించినందుకు గాను,ముఖ్యఅతిథి పద్మ శ్రీ కులకలూరి ఇనక్, డా, బిక్కిక ృష?,డా,రాధా కుసుమ, మంజుల సూర్య,చేతుల మీదుగా దేవులపల్లి రమేశ్, ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. కవి రమేశ్ మాట్లాడుతూ. తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు భాష గొప్ప తనం మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి, శైలజ మిత్ర, రోహిణి వంజరి, నాళేశ్వర శంకరం, శిఖా మణి, వివిధ జిల్లా నుండి కవులు,కళాకారులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీచౌడేశ్వరి దేవాలయంలో రేపటి నుంచి చండీయాగం



బనగానపల్లి ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్ 23:- బనగానపల్లె మండలం నందవరం గ్రామం శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో మంగళవారం నుంచి చండీయాగం నిర్వహిస్తున్నట్లు వేద పండితులు పవన్ కుమార్ శర్మ, ఈఓ కామేశ్వరమ్మ సోమవారం తెలిపారు. చౌడేశ్వరి మాత దీక్ష విరమణ సందర్భంగా రేపటి నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ చండీయాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి హాజరవుతారని తెలిపారు.

## నడిగడ్డ రాయల్ పాఠశాల యందు జాతీయ రైతుల దినోత్సవం







నంద్యాల జిల్లా బ్యూరో డిసెంబర్ 24పల్లె వెలుగు రాయల్ పాఠశాల యందు శ్రీ మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినానికి జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించడం జరిగింది స్టానిక నడిగడ్డ రాయల్ పాఠశాల యందు జాతీయ రైతుల దినోత్సవం విద్యార్థులు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి. కరస్పాండెంట్ ఇషాక్ వలి అద్వర్యంలోజరిగింది. లికార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి. యాకూబ్ మరియూ రైతు బిడ్డా భీమవరం రామచద్రారెడ్డి మరియు నంద్యాల రైతు సుదర్శన్ పాల్గొన్నారు దా వి యాకూబ్ మాట్లడుతూ, దేశనిక్ రైతులు వెన్నెముక లాంటి వారని కోట్లాది ప్రజలకి అకలీ తీర్చడానికి రైతు పండించిన పంటలు ద్వార అందరికి ఆహారం లబ్యమవుతున్నావని రైతే రారాజు అని రైతులని గౌరవించవలసిన భాద్యత మన అందరి పైనా ఉన్నదని తెలియజేయడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చినటువంటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, రైతులని ఉద్దేశించి తను రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ని గత 50 సంవత్స రాల నుండి వ్యవసాయం చేసి జీవనం గడుపుతున్నానని చెప్పారు. అదేవిదంగా రైతు ఈ దేశానికి ఎంతో అవసరం అని వారి గురించి అదుతేమైన వాక్యాలు చెప్పడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిథులుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వి. యాకుబ్ కరస్పాండెంట్ ఇషాక్ వలి సుదర్శన్ ఉపాధ్యాయులు రిజ్వాన, సుమతి, చాందిని, ఫర్జానా, హుస్సేన్ భాష, సమీర్, అన్వర్ పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 32 వినతులు.

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి.

తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 23 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 32 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 32 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా కొర్లగుంట నందు డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వైద్య పరీక్షలు చేయించాలని కోరారు, ప్రభుత్వ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్నామని, ఆ నగదు ఇప్పించాలని, రోడ్డు విస్తరణకు తమ స్థలం తీసుకున్నారని టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఓ వ్యక్తి డి.కె.టి. స్థలంలోని కాలువపై అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారని ఆపు చేయాలని, సుబ్బారెడ్డి నగర్ నందు డ్రెయినేజీ కాలువ కొరకు తవ్విన గుంత పూడ్చాలని, గొల్లవాని గుంట, రాజీవ్ నగర్ నందు డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, శ్రీనివాస సేతు పిల్లర్ 24 వద్ద గుంత పూడ్చాలని, పాత రేణిగుంట రోడ్డు రిలయన్స్ మార్ట్ వద్ద చెత్త వేస్తున్నారని నివారించి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, వెటర్నరీ డాక్టర్ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలు సత్వర పరిష్కారమే లక్ష్యం..







**అర్జీలను నాణ్యతతోపాటు నిర్ధేశిత సమయంలోగా పరిష్కరించాలి..**
**విభిన్న ప్రతిభావంతుల అర్జీలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ఏలూరు, చీఫ్ బ్యూరో డిశంబరు, 23 పల్లె వెలుగు విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక(పిజిఆర్ఎస్) లో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారంకోసం వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల నుండి అర్జీలను స్వీకరించేందుకు వేదిక కిందకు వచ్చి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరి సమస్యలను నిర్లక్ష్యంచేయకుండా మానవతా ధ ృక్పదంతో పరిష్కరించాలన్నారు. అర్హత ఉన్న వారికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు క ృషిచేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి వైకల్యాన్ని గుర్తించి సదరం ధ ృవీకరణ పత్రాలను, రేషన్ కార్డు, పెన్షన్ మంజూరుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని అందుకు అవసరమైన చర్యలు తీసుకొని విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా భీమడోలు మండలం గుండుగొలనుకు చెందిన చింతా రవికుమార్ అర్జీనిస్తూ మధుమేహం వ్యాధి మూలంగా తనకాలును తీసివేశారని, కుడికాలుకు సంబంధించి సమస్యవుందని, సదరం ధ ృవీకరణకూడా పొందానని ప్రస్తుతం ఇస్తున్న రూ. 6వేల పెన్షన్ ను రూ.15 వేలు పెంపుకు చర్యలుతీసుకోవాలని కోరారు. అదే విధంగా ఉంగుటూరు మండలం వెల్లమెల్లికి చెందిన ఉమ్మట్ల నాగమణి అర్జీనిస్తూ ఫించన్ మంజూరు కొరకు నూతన బియ్యంకార్డు మంజూరు చేయాలని కోరారు. సంబంధిత అర్జీలను పరిశీలించిన కలెక్టర్ వాటిపై అవసరమైన చర్యలకోసం సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు.

అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్ లో సమర్పించే అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి పూర్తిగా తన పరిష్కరించాలన్నారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు విచారణ చేపట్టి సత్కర్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కార వ్యవస్థలో అందిన ధరఖాస్తులను నిర్ధేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులు విజ్ఞప్తులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు.

**అందిన అర్జీల్లో మరికొన్ని.**

కొయ్యలగూడెం మండలం ధర్మారావుపేట కు చెందిన పెనుమత్స శ్రీరామరాజు అర్జీనిస్తూ తన భూమిని దౌర్జన్యంగా తన నుంచి స్వాధీనం చేసుకోవాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, కావున తన భూమిని సర్వేచేసి ఇప్పించాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం కు చెందిన గండికోట వెంకటేశ్వరరావు అర్జీనీస్తూ తన భూమి ఆన్ లైన్ చేయించాలని కోరారు. కుక్కునూరు మండలం సీతానగరంకు చెందిన కొయ్యల అశోక్ అర్జీనిస్తూ పాస్ బుక్కుల ఆధారంగా తన భూమిని చూపించాలని కోరారు. దెందులూరు మండలం శ్రీరామవరంకు చెందిన బొప్పన శ్రీనివాసరావు అర్జీనిస్తూ గుర్రమ్మకుంట చెరువు ఆక్రమణలకు లోనై రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నారని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. లింగపాలెం మండలం రాయుడుపాలెంకు చెందిన వెంపాటి స్వాతి అర్జీనిస్తూ తమ భూమిని కొలిపించి సర్వేచేసి అప్పగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు పిజిఆర్ఎస్ లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, కె. భాస్కరరావు, దేవికరాణి కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

## పేదలకు సేవ చేయడమే భాను సంస్థ లక్ష్యం

**-లయన్ దనాల రవికాంత్ బాబు**



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు :భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సోసైటీ వ్యస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా నంద్యాల జ్ఞానాపురం నందు పేద వ ృద్ధ మహిళలకు, వితంతు మహిళలకు, చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవర గుట్టు మాబు భాష , దనాల గంగ రాజు, వీరికి నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన

విజయ్ శేఖర్ డెవలప్ మెంట్ ఆఫీసర్ వీరికి నా క ృతజ్ఞతలు తెలిపారు.భాను సంస్థ అధ్యక్షులు రవికాంత్ గారు మాట్లాడుతూ ఈ 144 వ కార్యక్రమం, ఈరోజు పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషం గా ఉంది,పేదలకు సేవ చేయడమే మా జీవిత లక్ష్యం గా భావిస్తున్నాను,దేవరగుట్టు మాబు భాష గారు ఆర్థిక సహాయం, మరియు దాతల ఆర్థిక సహాయం తో 144 సేవ కార్యక్రమాలు కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు సత్తనపల్లి వరప్రసాద్, నందం ప్రసాద్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం



**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైమ్. డిసెంబర్ 23 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందఠరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

ఫిర్యాదులలో కొన్ని..మా అమ్మ నుండి మాకు సంక్రమించిన ఉమ్మడి ఆస్తి తన వద్ద ఉంచుకొని బాగపరిష్కారం చేయకుండా నీకు ఎలాంటి సంబంధం లేదని మా రెండవ తమ్ముడు రామ్మోహన్ రావు నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన రామచంద్రరావు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.నాకు 2020 సంవత్సరంలో మూడు లక్షలు 10 తులాలు బంగారు ఇచ్చి మా తల్లిదండ్రులు కొత్తపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తితో వివాహం చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా అదనపు కట్నం తీసుకురావాలని నా భర్త వారి కుటుంబ సభ్యులు నన్ను శారీరికంగా మానసికంగా వేధిస్తూ ఇంటి



నుంచి బయటికి గెంటివేసిరని ప్రస్తుతం మా తల్లిదండ్రుల వద్ద ఉండగా నా భర్తకు మరొక పెళ్లి చేస్తారని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండి అని గోస్పాడు మండలానికి చెందిన నాగ తులసి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

ఈ సందఠరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## మద్యం సేవించి గొడవలు పడిన వ్యక్తి కి 2 రోజుల జైలు శిక్ష



నంద్యాల క్రైమ్. డిసెంబర్ 23 .పల్లె వెలుగు :నంద్యాల పట్టణము హరిజన పేట కి కొమ్ము మధు ఏ గొడ్డలి తండ్రి వెంకటేశ్వర్లు అను వ్యక్తి మద్యము తాగి అసభ్యంగా ప్రవర్తించినదున పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి అతని పై కేసు నమోదు చేసి రెండవ తరగతి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి గౌరవ కోర్ట్ వారు 2 రోజుల జైల్ శిక్ష విధించడం జరిగింది. అనంతరం అతన్ని నంద్యాల జైల్ లో అప్పగించడమయినది. ఈ సందఠరేగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో ఎవరయిన తాగి గొడవలు పడినా మహిళ లతో మరియు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠినమయిన చర్యలు తీసుకుంటాము.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు :నంద్యాల టౌన్ వైయస్సార్ నగర్ నందు ఇండియన్ జిప్స్ మినిస్ట్రీస్ మరియు నంద్యాల టౌన్ వైయస్సార్ నగర్ నందమూరి నగర్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు గారి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు బోధనల వల్ల అందరూ మంచి మార్గంలో నడవాలని ఎవరికీ ఎవరు హాని చేయకుండా ఉండాలని 10 మందికి సహాయపడే గుణం అలవర్చుకోవాలన్నారు . అందరికీ శాంతి సందేశం అందించాలని ఏసుప్రభు జననంతో పాపులకు రక్షణ కలుగునని తెలిపారు అనంతరం 100 మంది పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేయడం అలాగే 500 మంది వితంతువులకి చీరలు పంపిణీ చేయడం , మీటింగ్ అనంతరం 5000 మంది కి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు అలాగే ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , వివిధ చర్చిల పాస్టర్లు , రాజకీయ ప్రముఖులు , ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు




## జిల్లాలో సుపరిపాలన కొనసాగాలి..

**జేసీ అదితి సింగ్**

కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 23 పల్లె వెలుగు సమర్ధవంతమైన పాలన, సేవలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా చేపట్టిన గుడ్ గవర్నెన్స్ వీక్.. క్యాంపెయిన్ కార్యక్రమాలు జిల్లాలో నిర్విరామంగా కొనసాగిస్తూ.. ప్రజలకు నమ్మకమైన సూపరిపాలనను అందించాలని జేసీ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు.

భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం( డి ఎ ఆర్ పి జి) ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల19 నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్న "గుడ్ గవర్నెన్స్ వీక్" (జిజిడబ్ల్యూ) క్యాంపెయిన్ లో భాగంగా.. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జెడ్పి సీఈవో, "గుడ్ గవర్నెన్స్ వీక్" నోడల్ అధికారి ఓబులమ్మ అధ్యక్షతన వర్క్ షాప్ జరిగింది.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. గుడ్ గవర్నెన్స్ అంటే ప్రభుత్వం తన ప్రజలకు సమర్ధవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతో సేవలు అందించే విధానం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న "ప్రశాసన్ గావోన్ కి ఓర్– 2024" కార్యక్రమంలో భాగంగా.. దేశవ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యూ) క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. "ప్రశాసన్ గావోన్ కి ఓర్ –2024" కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లాలో విస్త ృతమైన ప్రచారాన్ని, ప్రజల్లో అవగాహనను పెంచాల్సిన అవసరం వుందన్నారు. అందులో భాగంగానే సోమవారం వర్క్ షాప్ ను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. "గుడ్ గవర్నెన్స్ వీక్" ను జిల్లాలో.. నిరంతరాయంగా.. అమలు చేస్తూ.. ప్రజలకు ప్రభుత్వ పరిపాలనపై నమ్మకాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జెడ్పి సీఈవో, "గుడ్ గవర్నెన్స్ వీక్" నోడల్ అధికారి ఓబులమ్మ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం( డి ఎ ఆర్ పి జి) ఆధ్వర్యంలో.. సాగుతోన్న ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి, పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన పెంచే.. కార్యక్రమాల వివరాలను పిపిటి ద్వారా క్షుణ?ంగా వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సర్వీసులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆయా సర్వీసుల ద్వారా సమాజానికి చేకూరిన ప్రయోజనాలను.. ప్రభుత్వానికి, సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## అమిత్‌షాదేశ ప్రజలకుక్షమాపణచెప్పాలి.



**సిరివెళ్ల పల్లె వెలుగు డిసెంబర్.23.** మాలస్మశాన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. గోసుల ఇసాక్.

మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్ద సోమవారం రాష్ట్ర మాల స్మశాన వాటిక కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. రాజ్యసభలో చర్చ జరిగేటప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా మాటలు అర్థరహితమని అంబేద్కర్ లేకపోతే నీకు మంత్రి పదవి దక్కేదా అని ప్రశ్నించారు. అమిత్ షా వెంటనే మంత్రి పదవికి, పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే అమిత్ షా మూడు పర్యాయా లు మంత్రి పదవి చేపట్టారని మంత్రి పదవి అనుభవిస్తున్నది అంబేద్కర్ పుణ్యమేనని అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ రాజ్యాంగాన్ని దేశ ప్రజలందరూ అనుసరిస్తున్నారని ఆయన

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...



**ఆళ్లగడ్డ డిసెంబర్ 23 పల్లె వెలుగు** మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్స్ సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందఠరేగా యుటిఎఫ్ నాయకుడు డెన్ని జాన్సన్ మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తీర?త శాతాన్ని పెంపొందించుటకు మెటీరియల్స్ అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో పంపిణీ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి ప్రకాష్ రెడ్డి, ఆశాజ్యోతి, సుబ్బారెడ్డి, సత్యవతి, నాగేశ్వరమ్మలు పాల్గొన్నారు.

## ప్రతి వినియోగదారుడు జాగరుకతో కొన్న వస్తువుకు బిల్లు తీసుకోవాలి

### -వినియోగ దారుని భాధ్యత.




**కొత్తపల్లి : డిసెంబర్ 23 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర?యం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు 18 నుంచి 23 వరకు వినియోగదారుల వారోత్సవాలు ఎంతో ప్రతిష్టత్మాకంగా జరుగుచున్నాయి. ఇందులో భాగంగా శివపురం గ్రామములో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల చైతన్య సభ ఎంతో ఘనంగా జరిగినది. ఈ సందఠరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లారెడ్డి మాట్లాడుచు తన వ్యక్తి గత అవసరాలకోసం ఎవరైతే సరుకులను, సేవలను కొనుగోలు చేస్తాడో అతనిని వినియోగదారునిగా మనం పేర్కొనడం జరుతొందని, ఈ నాటి వినియోగదారులు చాలామంది పేదవారుగా, నిరక్ష రాష్యులుగా, అమాయకులుగా ఉండి మోసపోవడం జరుగుతోందని, ఇటువంటి మోసాలు మితి మీరిపోవడం తో తమహక్కులగూర్చి, భాద్యతల గురించి అవగాహనా పెంచుకొని తమ ప్రయోజనాలను కాపాడుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ నాటి అంశం, "వినియోగ దారుల వ్యవహారాలు, వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సవలభ్యం "గూర్చి బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ విద్యార్థిని, విద్యార్థులకు వివరనాత్మాకంగా వినియోదరులు ప్రస్తుతం జరుగుచున్న డిజిటల్ మోసాలాగూర్చి అప్రమత్తంగా ఉండాలన్నారు. అటుతర్వాత ప్రభుత్వం రూపొందించిన మేలుకొలుపు మాసపత్రికను ఉపాధ్యాయుల సమక్షంలో విడుదల చేయడం జరిగినది. చివరిగా విద్యార్థిని, విద్యార్థులకు రక్షణ చట్టాలను వివరించే కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందించడంతో వాటి ప్రాధాన్యతను విశేషంగా వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదమ్మ ఇందిరా కుమారి వసంత లక్ష్మి రాజాముద్దీన్ పాములేటి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రిస్మస్కు ముస్తాబవుతునన చర్చీలు

### -విద్యుత్ దీపాలంకరణతో కళకళలాడుతున్న మందిరాలు

### -గ్రామాలలో నెలకొన్న క్రిస్మస్ పండగ వాతావరణం



**కొత్తపల్లి: డిసెంబర్ 23 పల్లె వెలుగు** క్రైస్తవులు ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. ఈనెల 25 న ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు గ్రామగ్రామాన ఎంతో సంబరంగా జరుపుకుంటారు. అందుకు చర్చీలను ముస్తాబు చేస్తున్నారు. మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. దీంతో విద్యుతీపాలంకరణతో ప్రార్ధన మందిరాలు కళకళలాడుతున్న వైనం నెలకొంది. గ్రామాలలో వీధుల వెంట క్రైస్తవులు క్రీస్తు పుట్టుక పాటలు పాడుచూ, బైబిల్ వాక్యాలను ధ్యానించుకుంటూ, ప్రార్ధనలు చేస్తుండడంతో క్రిస్మస్ పండగ వాతావారణం నెలకొంది.

## ప్రతి ధరఖాస్తును పరిష్కరిస్తాం



**కొత్తపల్లి: డిసెంబర్ 23 పల్లె వెలుగు** ) అధికారుల ద ృష్టికి తీసుకువచ్చిన ప్రతి ధరఖాస్తుని పరిష్కరిస్తామని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరిలు సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలనుంచి వచ్చిన ప్రతి ధరఖాస్తును సంబంధిత అధికారులుతో పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామన్నారు. అందులో భాగంగానే 1 భూమి కొలతలకు, 1 మ్యూటేషన్, 1ఆర్ ఓఆర్ సమస్యలను పరిష్కరించేందకు రైతులు ధరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార ఉమారాణి తెలిపారు. అదేవిధంగా గువ్వలకుంట్ల గ్రామంలో ప్రధాన రహదారి నిర్మాణం మూడు మీటర్లు కాకుండా నాలుగు మీటర్లు వెడల్పు వేయాలని గ్రామస్తుడు సాల్మాన్ కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీఓ మేరి తెలిపారు. ఈ సమస్యను సంబధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పామన్నారు.



## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా శివప్రసాద రావు బాధ్యతలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 23, పల్లె వెలుగు** ఆళ్ళగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బత్తిన శివప్రసాద రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు సోమశేఖర్ రెడ్డి కి కోర్టు కానిస్టేబుల్స్ వీడ్కోలు పలికారు. ఈ సందఠరేగా నూతన ఏ.పీ.పీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.శివప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం తన పై నమ్మకంతో ఇచ్చిన పదవికి శక్తీవంచన లేకుండా న్యాయం చేస్తానన్నారు .బాధిత ప్రజల తరుపున వాదనలు వినిపించి వారికి న్యాయం చేసేందుకు క ృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం



**కొత్తపల్లి: డిసెంబర్ 23 పల్లె వెలుగు** మండలంలోని ముసలిమడుగు గ్రామ పొలిమేరలోని పొలాల్లో ఓ గుర్తుతెలియని మగ శవం లభ్యం అయినట్లు ఎస్ఐ ఎం. కేశవ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన విరాలమేరకు మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన కొమ్ముశేఖర్ ముసలిమడుగు గ్రామ సరిహద్దుల్లో పచ్చజొన్న పంటను సాగుచేసుకున్నాడు. అందులో సోమవారం ఓ శవం పడిఉన్నట్లు ముసలిమడుగు గ్రామానికి చెందిన తలారి మద్దిలేటి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించగా శవం కుల్లిస్థితిలో ఉండి పురుగులు పట్టి ఉండి పూర్తి దెబ్బతిని గుర్తుపట్టలేని స్థితిలో ఉందన్నారు. ఆ వ్యక్తి చనిపోయి సుమారు 6 రోజులు అయిందని చెప్పారు. అతని వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటాయన్నారు. మరణానికి గల కారణం తెలియలేదని తలారి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని విచారిస్తున్నామని ఎస్ఐ కేశవ వెల్లడించారు.

## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అ కాడమీ పాఠశాలలో డిసెంబర్ 23వ తేదీన అనగా శనివారము జాతీయ రైతు దినోత్సవం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి. వి.రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక లాంటివాడు రైతు లేనిదే మనిషి లేడు. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుంది రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ గారు చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించింది భారతదేశ ఐదవ ప్రధానమంత్రిగా సేవలను అందించారు భారతదేశపు రైతుల విజేతగా రైతు బంధువుగా పేర్కొన్నారు .భారత ప్రభుత్వం ఆయన చిత్రంతో 1998 29న తపాలా బిళ్ళను విడుదల చేసింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు అందరూ కలిసి మహానందికి వెళ్లి అక్కడ ఉండే పొలాల్లో రైతులు చేసే పనులను స్వయంగా వారి చేస్తూ రైతులు పడే శ్రమను కష్టమును గురించి చక్కగా తెలియజేశారు మరియు రైతు గొప్పతనాన్ని వివరించే పాటలు,ఉపన్యాసాలు లఘు నాటికలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తితిదే కార్యక్రమాలు



**పత్తికొండ ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు** ):తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు పత్తికొండలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి రోజు సాయంత్రం 6-00 గంటల నుండి 8-00 గంటల వరకు మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ పత్తికొండ ప్రఖండ అద్యక్షులు వీరరాజు, ఆర్.ఎస్.ఎస్. ప్రముఖ్ రామలింగయ్య, ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం: డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి










**-చట్టాలు వైద్యులకు వ్యతిరేకం కాదు: -**

**ప్రముఖ న్యాయవాది చల్లా అజయ్ కుమార్**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు ):భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఆదివారం రాత్రి స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో "సైబర్ నేరాలు- జాగ్రత్తలు", "సైబర్ చట్టాలు", "వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు – తీసుకోవలసిన జాగ్రత్తలు" అన్న అంశాలపై వైద్యులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ కలిసి సదస్సు నిర్వహించడం జరిగింది.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, లీగల్ ఎయిడ్ సొసైటీ సర్వీస్ అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా అజయ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నంద్యాల సైబర్ క్రైమ్ పోలీసు అధికారి మారుతి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులపై వైద్యులపై రోగి బంధువులు దాడి చేసిన సందరాేలో చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని, వైద్యులు రోగులకు తమ వంతు సేవలు నిరంతరం అందించాలని కోరారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా అజయ్ కుమార్ మాట్లాడుతూ రోగి క్షేమం ద ృష్ట్యా, వైద్యపరమైన నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా, తమ శక్తి సామర్థ్యాల మేరకు వైద్యం అందించినప్పటికీ తగిన ఫలితాలు రానప్పుడు వైద్యులపై ఎటువంటి నిర్లక్ష్య ఆరోపణలు న్యాయస్థానాలలో నిలబడవని చెప్పారు.

డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయాలని, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు అందినప్పుడు, సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాలకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధి విధానాలు రూపొందించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై నంద్యాల సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి మారుతి శంకర్, సైబర్ చట్టాల గురించి న్యాయవాది పరమ గీతారావు, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు-వైద్యపరమైన జాగ్రత్తలు అన్న అంశంపై న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మాలిక్ భాష మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా వైద్య విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ వసుధ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ ,కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి హిమబిందు,కోశాధికారి ప్రసాద్ ,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఈనెల 26 నుంచి ఆధార్ నమోదు శిబిరములు ఎంపీడీవో భాగ్యలక్ష్మి.



రుద్రవరం ప్రతినిధి డిసెంబర్ 23 పల్లె వెలుగు ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ0-6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు నమోదు చేసుకున్నందుకు శ్రీరంగాపురం, కోటకొండ, మందలూరు, ఎర్రగుడిదిన్నె, గ్రామ పంచాయతీలలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాష్ట్రస్థాయి కబాడీ పోటీలలో ఎంపికైన ఆదోని విద్యార్థులు.







ఆదోని పల్లె వెలుగు ఈనెల డిసెంబర్ 22వ తేదీన. ఆదివారం కర్నూలు జిల్లా అవుట్డోర్ స్టేడియంలో జరిగిన కబాడీ జిల్లా స్థాయ కబాడీ పోటీలకు. ఎంపికైన మన ఆదోని క్రీడాకారులకు. కర్నూలు జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రెటరీ సుభకర్ సార్ కు క ృతజ్ఞతలు. బాలురు 60 మంది క్రీడాకారులు వచ్చారు బాలికలు 30 మంది క్రీడాకారులు వచ్చారు. అందులో మన ఆదోని కు.చెందిన

యు నరసింహ ఫిలిప్స్ కబడ్డీ టీం కు చెందిన అరుణ్ జ్యోతి నగర్.క్రీడాకారుడు. అలాగే బాలికల విభాగంలో బి హారతి శ్రీ రామ్ నగర్ కు చెందిన క్రీడాకారి. ఎంపిక చేసినందుకు.

ఆదోని పిలిప్ కబాడీ అసోసియేషన్ తరపున సీనియర్ జూనియర్ క్రీడాకారులు. అలాగే కబాడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్ ప్రకాష్ క ృతజ్ఞతలు తెలియజేశారు.

అందులో ప్రతిభ చూపించిన క్రీడాకారులను 12 మందిని ఎంపిక చేయడం జరిగినది. జనవరి 2025 .3 నుంచి 5 వరకు కర్నూలు జిల్లా

కర్నూలు కేఈ ఫామ్ హౌస్ నందు రాష్ట్ర స్థాయి కబడ్డీలు జరుగుతాయి. అందులో ఎంపికైన వాళ్ళు నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ లో జనవరి 8 నుంచి 11 వరకు హరి ద్వార లో జరుగుతాయి. ఎంపిక అయినా క్రీడాకారులకు ప్రత్యేకమైన అభినందనలు

# జాతీయస్థాయి సీనియర్ ఫెన్సింగ్ క్రీడలకు ఎంపికైన నంద్యాల క్రీడాకారులు




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు ):రాష్ట్ర స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలు ఈ నెల 21 నుండి 23 వరకు ఐ జి ఎం స్టేడియం విజయవాడ లో ఎంపిక పోటీలు జరిగాయి.ఎంపిక అయిన నంద్యాల క్రీడాకారులు:ఇందులో మన నంద్యాల జిల్లాకు చెందిన 4 క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.క్రీడాకారుల వివరాలు :లి

సీనియర్ పురుషుల శాబర్ వ్యక్తిగత విభాగంలో "పోలా దత్త ముని స్వామి" గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.సీనియర్ పురుషుల ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో "ఎర్రగుంట్ల మహిజిత్" సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.సీనియర్ పురుషుల ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో "యిడగొట్టు కాళీకేశ్వర వర ప్రసాద్" బ్రాంజ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.సీనియర్ మహిళా యిపి వ్యక్తిగత విభాగంలో "పబ్బతి చిన్మయి శ్రేయ" సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.

జాతీయ స్థాయి పోటీల వివరాలు:లి

జాతీయస్థాయి పోటీలు ఈ నెల 31 డిసెంబర్ 2024 నుండి జనవరి 03, 2025 వరకు కేరళరాష్ట్రం లోని "కన్నూరు" లో జరుగనున్నాయి.

**అభినందన:**

ఎంపిక అయిన వారికి డి ఎస్ ఏ స్టేడియం నంద్యాలలో అభినందన కార్యక్రమం జరిగింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులను, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా చక్కటి తర్ఫీదు ఇచ్చిన నంద్యాల డి ఎస్ ఏ స్టేడియం ఫెన్సింగ్ కోచ్ లక్ష్మీనారాయణను ఈ సందరరేగా ప్రత్యేకంగా తల్లితండ్రులు, సీనియర్ ఫెన్సింగ్ క్రీడాకారులు అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో చక్కటి ప్రతిభ కనపరచాలని తెలిపారు.

# క్రిస్మస్ సందర్భంగా చీరల పంపిణీ



పల్లె వెలుగు డిసెంబర్ 23 డోన్ పట్టణం లో క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని సందరరేగా డివిజన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ వారు రోజువారి కూలీలు చేసుకుంటున్న స్థానిక సున్నం బట్టీల కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్రిస్టియన్స్ జేఏసీ ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్,జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దానాలలో కెల్లా వస్త్ర దానం అన్నదానం గొప్పది

**తలారి నాగలింగ స్వామి**



ఏలూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 23 పల్లె వెలుగు కష్టమంటే ప్రతి మనిషికి తెలుసని అలా కష్టపడి జీవితంలో పైకి ఎదిగిన తన కష్టాలను మర్చిపోకుండా ఇతరులు కూడా కష్టపడకూడదు అనే ఉద్దేశంతో ప్రతిరోజు నిత్యం ఎక్కడో ఒకచోట తనకు బీదవారు కనిపిస్తే వారికి అన్నదానం అలాగే పండుగలకు నూతన వస్త్రాలు చీరలు పంపిణీ చేస్తూ తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నా ఏలూరు జిల్లా చింతలపూడి చెందిన సీనియర్ పాత్రికేయులు తలారి నాగలింగస్వామి, సోమవారం క్రిస్టమస్ పండుగ పురస్కరించుకొని చింతలపూడి అంతోని నగర్ లొ గత పది సంవత్సరాలుగా వితంతువులకు. వయోవ ృద్ధులకు నూతన వస్త్రాలను తన కుమారుడు తలారి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా 50 మందికి వస్త్రధారణచేశారు ఈ సందరరేగా తలారి నాగలింగ స్వామి మాట్లాడుతూ తన



తండ్రి చెప్పిన మాటలు గుర్తు చేసుకుంటూ జీవితంలో కొంతలో కొంతైనా తనకున్న దాంట్లోనే సహాయం చేయాలని తలంపుతో అన్నదానము పండగలకు వస్త్ర దానం చేస్తున్నామన్నారు ప్రతిరోజు మనకు కడుపు నిండా భగవంతుడు ఆహారాన్ని అందించాడని ఆహారం లేక ఎంతోమంది వ ృద్ధులు అనాధలు ఉన్నారని అలాంటి వారికి హితోదికంగా సహాయం చేస్తున్నామన్నారు ఉన్నదాంట్లో త ృప్తిగా అన్నదానం చేయడమే తనకు సంతోషిదాయకమని ఆయన అన్నారు

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

జూపాడుబంగ్లా డిసెంబర్ 23 పల్లె వెలుగు జూపాడుబంగ్లా మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో క్రిస్టమస్ పండగ సందరరేగా సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించబడును. మొదటి బహుమతి రూ 10,000 రెండో బహుమతి రూ 6, 000 మూడవ బహుమతి రూ 3000 గెలుపొందిన విజేతలకు అందజేస్తామన్నారు. క్రీడాకారులు పాల్గొనడానికి ఎంట్రీ ఫీజు రూ 200 చెల్లించవలసి ఉంటుంది . పోటీల్లోకి వచ్చిన క్రీడాకారులకుభోజన వసతులు కలదు. కబడ్డీ పోటీదారులు 24- 12 -2004 సాయంత్రం నాలుగు గంటలకు గ్రౌండ్ లో ఉండాలి. 23-12-2024 తేదీలోపు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవలెను. క్రీడాకారులకు ముఖ్య సూచన: అంప్తైర్లదే తుది నిర?యము, సంఘం కమిటీ వారు చెప్పినట్లుగా తప్పక పాటించవలెను. ఒక్క టీములో ఆడిన వాళ్ళు మరొక టీంలో ఆడరాదు. హోమ్ టీమ్ ప్రతి క్రీడాకారునికి ఆధార్ కార్డు తప్పనిసరి, చెప్పిన టైం లో గ్రౌండ్ లో టీం ఉండాలి. లేదంటే టీమ్ రద్దు చేయబడును. ఆహ్వానించువారు తంగడంచ సీఎస్ఐ సంఘ పెద్దలు గ్రామస్తులు, సంపద సంప్రదించవలసిన ఫోన్ పే సౌకర్యము కలదు. 8310861934,8688570321,9177018526ఈ నెంబర్లను సంప్రదించి వలెను.

# పజా సమస్యల పరిష్కారం కోసమే పబ్లిక్ గ్రీవెన్స్ తహసిల్దార్ జ్యోతిరత్నకుమారి




ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 23 పల్లె వెలుగు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తుందని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ పిజిఆర్ కార్యక్రమంలో ప్రజలు భూమి సమస్యలపై అర్జీలను సమర్పించారని తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 లబ్ధిదారులు భూమి సమస్యలు ఆన్లైన్ సమస్యలపై అర్జీలను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది

# నష్టపోయిన గొర్రె కాపులను ప్రభుత్వం ఆదుకోవాలి.

వెలుగోడు డిసెంబర్ 23 పల్లె వెలుగు పల్నాడు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 140 గొర్రె పిల్లలను కోల్పోయి, తాము గాయపడిన గొర్రె కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు రఘురాముడు యాదవ్ , మండల నాయకులు నాగేశ్వరావు యాదవ్ , శ్రీనివాసులు యాదవ్ డిమాండ్ చేశారు. వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణలోని నారాయణపేట జిల్లా ధన్వాడకు చెందిన ఆవుల మల్లేష్ , అతని మామ కర్రెప్ప మరికొందరు పల్నాడు జిల్లాలో నెల రోజులుగా 600 గొర్రెలను మేపుకుంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున పులిపాడు - నడివాడ పంట పొలాల నుంచి పిడుగురాళ్ల వైపు హైవే మీదుగా గొర్రెల మంద ను తోలుకొని పోతుండగా మారుతి ట్రావెల్స్ కు చెందిన బస్సు డ్రైవరు నిద్రమత్తులో గొర్రెల మంద పైకి బస్సును పోనిచ్చి సుమారు 147 గొర్రెపిల్లలు చావుకు కారణమైన , ఇద్దరు గొర్రె కాపరులను గాయపరిచిన బస్సు డ్రైవరు ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని . ఈ సంఘటనలో నష్ట నష్టపోయిన గొర్రె కాపరులను ప్రభుత్వము ఆదుకోవాలని వారు కోరారు. సుమారు కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.



# విమల స్కూల్ నందు సెమి క్రిస్టమస్ వేడుకలు






**నాటక ప్రదర్శన చేసిన విద్యార్థులు బృందంతో ఉపాధ్యాయులు.**

సిరివెళ్ల.పల్లె వెలుగు 23.సిరివెళ్ల. సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల విమల పాఠశాల నందు హెచ్ఎం అన్నా గ్రేస్ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె సందేశం ఇస్తూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమే నిజమైన క్రిస్మస్ అని క్రీస్తు బోధించిన బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థిని విద్యా ర్థులు చేసిన నాటక ప్రదర్శన పలువురికి ఆకర్షణగా నిలిచింది. ఈ సందరరేగా హెచ్ఎం అన్నా గ్రేస్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు గురించి ఆయన బోధనల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఏసుక్రీస్తును మనమంతా ఆదర్శంగా తీసుకొని జీవితంలో మెలగాలని ఈ సందరరేగా తెలియ జేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని క్రిస్మస్ అంటే ప్రేమించడం అని, ప్రేమను ఇవ్వడం సేవ చేయడం అని, క్షమించడం అని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విమల స్కూల్ యజమాన్యం ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు మదర్ ఫ్లవరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## క్రిస్మస్ కాంతులు

**సర్వాంగ సుందరముగా ప్రార్థన మందిరాలు విద్యుత్ దీప కాంతులతో ఆకట్టుకున్న చర్చిలు**



జూపాడుబంగ్లా డిసెంబర్ 23 పల్లె వెలుగు క్రిస్మస్ నూతన సంవత్సర పండగల సందరరేగా ఏర్పాటుచేసిన నక్షత్రాల కాంతులతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలను విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు. క్రైస్తవ ప్రార్థన మందిరాల వద్ద క్రిస్మస్ వెలుగులు ఆకట్టుకున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో సర్వా%శీ%గ సుందరంగా ఆకర్షిస్తున్నాయి.

## బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఒక యువకుడు మహాత్మా గాంధీ బోధనలకు ప్రభావితమై తన గ్రామంలోని మాదిగల ఇళ్ళ లోకి వెళ్లి, వారిని చైతన్య పరచడానికి ప్రయత్నించారు.

మంత్రాలయం డిసెంబరు(25) పల్లె వెలుగు ) బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఒక యువకుడు మహాత్మా గాంధీ బోధనలకు ప్రభావితమై తన గ్రామంలోని మాదిగల ఇళ్ళ లోకి వెళ్లి, వారిని చైతన్య పరచడానికి ప్రయత్నించారు.

అయితే ఆయన కుల పెద్దలు ఆయన తోపాటు ఆయన కుటుంబాన్ని కులం నుంచి వెలివేశారు. అది కొంత కాలం కొనసాగింది. ఆ యువకుడి కుటుంబాన్ని కులంలో జరిగే ఎటువంటి శు భకార్యాలకు పిలిచేవాళ్లు కాదు. అది ఆ కుటుంబాన్ని ఎంతో వేదనకు గురి చేసింది. అయితే ఆ యువకుడు మాత్రం భయపడ లేదు. కొంత కాలం పాటు వెలివేతకు గురైతేనే ఎంతో బాధపడతుంటే, తరతరాలుగా వివక్షకు, అంటరానితనానికి గురైన మాల, మాదిగలు ఎంత క్షోభను అనుభవిస్తున్నారో కదా అని ఆ యువకుడు ఆలోచించి, జీవితాంతం అటువంటి వారి సంక్షేమం కోసం తన చేతనైనంత సాయం చేయడానికి నిలబడ్డారు. ఆ యువకుడు ఎవరో కాదు 98 ఏళ్ల నవ చైతన్య సూర్తి, నిత్యం అధ్యయనం, ఆలోచన, ఆచరణలతో సామాజిక ఉద్యమ కార్యశీలి చుక్కా రామయ్య. చుక్కా రామయ్య ఉమ్మడి వరంగల్ నేటి జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో నవంబర్ 20,1925లో జన్మించారు. తండ్రి అనంత రామయ్య ఆ గ్రామ పురోహితుడు. తల్లి గ ృహిణిగానే ఉన్నప్పటికీ సాంప్రదాయ ఆలోచనల నుంచి బయటపడి, కొడుకును పౌరోహిత్యం వైపు వెళ్లవద్దని భర్తతో గొడవపడి చదువువైపు మళ్లించిన నరసమ్మ గొప్ప చైతన్యశీలి. ఆ రోజుల్లో గ్రామాల్లో పాఠశాలలు చాలా తక్కువ. సొంత ఊరిలో మూడవ తరగతి చదువుకున్న రామయ్య ఆ తర్వాత హన్మకొండకు, ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వచ్చారు. హన్మకొండలో చదువుతున్న సమయంలోనే రోజు గ్రామానికి వస్తుండేవాడు. ఆ సమయం లోనే మొదట గాంధీయ ఉద్యమం వైపు, ఆతర్వాత కమ్యూనిస్టు పోరాటాల వైపు మల్లారు. ఆ సందరరేలోనే నిజాం ప్రభుత్వం రామయ్యను అరెస్టు చేసి ఔరంగాబాద్ జైలులో నిర్బంధించారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న సమయంలో చుక్కా రామయ్య కీలక భూమికను పోషించారు. గ్రామంలో రైతులను చైతన్య పరచడానికి రాత్రి సమావేశాలు, ప్రత్యేకించి పుస్తకాలు చదివి వినిపించి, తన ఉద్యమం భాగస్వామ్యానికి చాటుకున్నారు. చుక్కా రామయ్య జైలులో ఉన్నప్పుడే పుస్తక పఠనం వైపు ఆకర్షితులయ్యారు. ముఖ్యంగా జవహర్ లాల్ నెహ్రూ రాసిన ఉత్తరాలు, డిస్కవరి ఆఫ్ ఇండియా లాంటి పుస్తకాలను చదివి ఎంతో ప్రభావితమయ్యారు.

తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఉపాధ్యాయునిగా చేరారు. మొదటి నుంచి గణితంపై ఉన్న ఆసక్తిని ఆయన ఉపాధ్యాయునిగా మరింత పెంచుకున్నారు. ఆ తర్వాత ఆయన గణితంలో ఉన్న ప్రావీణ్యంతో ఐఐటి ప్రవేశాల కోసం విద్యార్థులకు శిక్షణను ఇచ్చి, ఐఐటి రామయ్యగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఒక వైపు ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా తనపాత్రను కొనసాగిస్తూనే సామాజిక ఉద్యమాల్లో ముఖ్యంగా ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక భూమికను పోషించారు. అయితే వీటన్నింటితోపాటు, 2009లో ప్రారంభమైన నిరంతర తెలంగాణరాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయన ఒక దిగ్గజంలాగా నిలబడ్డారు. ఉద్యమంలో అన్నిసంఘాలకు, సంస్థలకు ఒక పెద్దదిక్కుగా ఉండేవారు. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థులపై ఎటువంటి దాడి జరిగినా ఆయన అక్కడ ప్రత్యక్షమయ్యేవారు.ఆయన అప్పుడు ఎం.ఎల్.సి గా ఉన్నారు. 2007 సంవత్సరంలో ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆరు సంవత్సరాలు అంటే 2013 వరకు ఆబాధ్యతల్లో ఉన్నారు. ఆసమయంలో నేను తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడిగా, తెలంగాణ జాయింట్ అక్షన్ కమిటి (టిజెఎసి) కో చైర్మన్‌గా ఎన్నో సార్లు చుక్కా రామయ్య గారితో ఎన్నో సంఘటనల్లో, సందరాల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. వయస్సులో నేను ఎంతో చిన్నవాడనైనప్పటికీ, ఆయన ఇచ్చిన ఆదరణ, ప్రేమ మరువలేనిది. కొన్ని సార్లు ఒక కార్యకర్తగా అనుసరించేవారు. ఇక్కడ ఒక సంఘటనను గుర్తు చేసుకోవాలి. జనవరి 27, 2013న తెలంగాణ జేఏసీ సమర దీక్షకు పిలుపు నిచ్చింది. ఇది రెండు రోజులు సాగించాలని జేఏసీ నిర?యించింది. అయితే అప్పటి ప్రభుత్వం ఆదీక్షకు అనుమతి నిరాకరించింది. అయితే జేఏసీ తరపున ముఖ్యమైన బాధ్యతల్లో ఉన్న నేను, ఇతర మిత్రులతో కలిసి పోలీసుల ఆంక్షలను ఎదిరించాలని, ఎలాగైనా సరే అక్కడికి చేరాలని నిర?యించాం. ఇందిరా పార్క్‌లో ఈదీక్షను చేయాలని నిర?యించాం. అయితే పోలీసుల కన్ను గప్పి అక్కడికి చేరాలంటే, అక్కడికి దగ్గరలో ఉన్న ఏదైన ఒక ఇంటికో, భవనానికో చేరుకోవాలి. ఆరా తీస్తే అక్కడికి వంద మీటర్ల దూరంలో నిజామాబాద్ ఆర్మూర్‌కు చెందిన డాక్టర్స్ జేఏసీ నాయకులు డాక్టర్ మధుశేఖర్ ఇళ్ళు ఉందని తెలిసి, మధును అడిగాం. వెంటనే ఆయన అంగీకరించారు. అయితే పోలీసుల ఆంక్షలను ఉల్లంఘించడం సాధారణ కార్యకర్తలు చేస్తే అంత పెద్ద ప్రభావం ఉండదు. అందుకని తెలంగాణలో



ఉన్నత స్థానాల్లో ఉన్న మేధావులను అడగాలని అనుకున్నాం. అందులో చుక్కా రామయ్య ఒకరు. ఆయనతోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని, డాక్టర్ గోపాల్ కిషన్ గారిని అడిగాం. చాలా పెద్ద మనసుతో వారు ఒప్పుకున్నారు. ఆముగ్గురి పెద్దలతో పాటు, దాదాపు వంద మందిని మధుశేఖర్ ఇంట్లోకి చేర్చగలిగాం. అదను చూసి ఒక్కుమ్మడిగా పోలీసు వలయాన్ని చేధించాలని నిర?యించాం. అయితే అప్పటి హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి నుంచి నాకు ఫోన్ వచ్చింది.

ఒకసారి వచ్చి కలువమని దాని సారాంశం. అయితే నేనొక్కడిని వెళ్లకుండా చుక్కా రామయ్య గారి కూడా తీసుకెళ్లాను. కొంత సేపు మాట్లాడిన తర్వాత రెండు రోజుల సమర దీక్షకు అనుమతి ఇస్తున్నట్టు సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. అప్పటికి సాయంత్రం అయింది. ఆ సమర దీక్ష జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఇది ఎందుకు చెప్పానంటే అప్పటికే చుక్కా రామయ్యకు 88 సంవత్సరాలు. గోపాల్ కిషన్, జస్టిస్ సుదర్శన్ రెడ్డి కూడా సమాజంలో ఎంతో విలువ ఉన్న వాళ్ళు. అటువంటి వాళ్ళు అంత చొరవ చేశారంటే అది వారి గొప్ప హృదయానికి తార్కాణం. అలా చుక్కా రామయ్య తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని సంఘటన లేదు. దాదాపు ఆ అయిదేళు ప్రతిరోజు ఒకటి కాదు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. దానితోపాటు, 2012 డిసెంబర్ 2 వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆమోదించిన ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం సందరరేలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఎంతో ముఖ్యమైన పాత్రను నిర్వహించారు. ఈ చట్టానికి ముందు అనేక సందరాల్లో ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమం, బడ్జెట్ పై జరిగిన చర్చల్లో సుదీరమైన ప్రసంగాలు చేశారు.

## సీనియర్ అడ్వకేట్ బత్తినశివ ప్రసాద్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 23 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అడ్వకేట్ బత్తిన శివప్రసాద్ నియమితులైన సందరరేగా సోమవారం నంద్యాల జిల్లా ఎం యస్ పి జిల్లా అధికార ప్రతినిధి కెపి ఓబులేసు మరియు ఆళ్లగడ్డ ఎం.ఆర్.పీ.యస్ నాయకులు మండల అధ్యక్షులు నాగిపోగుల బాల ఓబులేసు . పెద్ద ఓబులేసు. రాజన్న .ఎస్. ఓబులేసు. ఘణ మద్దిలేటి. నరసింహ. నాగార్జున్. లక్ష్మయ్య .ఎం ఈ ఎఫ్ నాయకులు తిరుపతయ్య తదితరులు పాల్గొని ఆయనకు శాలువాలతో పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. తనను కలిసిన వారందరికీ ఆయన క ృతజ్ఞతలు తెలిపారు

## మాతా శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలి



మహానంది డిసెంబర్ 23 పల్లె వెలుగు – మాతా శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ సుదర్శన్ బాబు పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.అంతకుముందు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీర్వాదం అందించి,తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వోలు,హుస్సేన్ రెడ్డి జగదీశ్వరప్ప పాల్గొన్నారు.

## ఘనంగా హై టీ కార్యక్రమ వేడుకలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23 . పల్లె వెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో ఘనంగా ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ – 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టియన్ హై టీ కార్యక్రమంలో సంతోషకరంగా ఉందన్నారు. క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్లు అధికారులు అందరూ కలిసి ఐకమత్యంగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచమంతా క్రిస్మ స్ పండుగ జరుపుకుంటున్నారని... ఇది మనందరి పండుగని అందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా నిర్వహించుకోవడం మంచి శుభ పరిణామమని కలెక్టర్ సూచించారు. క్రిస్టియన్ సోదరులు స్మశాన వాటికలు కావాలని అడిగారని ఇందుకు సంబంధించి స్థలాలను గుర్తించి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు క్రీస్తు జననం గురించి ఉత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు కలెక్టర్ చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. ఎల్. ఇమ్మానియేల్, విజయ భాస్కర్, ఏసన్న, మణి భాస్కర్, సుందర్, రాజు, పీటర్,



జానయ్య, కిరణ్ కుమార్ తదితరులు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.




## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



మహానంది డిసెంబర్ 23 (పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి సోమవారం సందరరేగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ముందుగా ఆలయ వేదపండితులు,అర్చకులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రకారంలో మేళా తాళాలతో పల్లకి ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959